PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 51 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 20 ఫిబ్రవరి 2025

## సికింద్రాబాద్ పాస్‌పోర్టు ఆఫీస్‌కు మాజీ సీఎం




## ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు






## ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘన నివాళి

**హైదరాబాద్, 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వివరాలు 2లో

## పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

● ఎల్ఆర్ఎస్‌పై మంత్రుల సమీక్ష



**హైదరాబాద్, 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్.ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ఆర్ఎస్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వివరాలు 2లో



## ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

- రేఖాగుప్తాను ఎంపిక చేసిన బిజెపి
- ఆమోదించిన బిజెపి శాసనసభా పక్షం
- ప్రధాని మోడీ అధ్యక్షతన బిజెపి భేటీలో నిర్ణయం
- నేడు రామ్‌లీలా మైదానంలో సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం

**న్యూఢిల్లీ, 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రేమ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి వివరాలు 2లో

## సిఇసిగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.

## వివిధ రాష్ట్రాలకు వరదసాయం నిధులు విడుదల

- ఎపి, తెలంగాణకు కూడా అందులో కేటాయింపులు



**న్యూఢిల్లీ, 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత ఏడాది సంభవించిన విపత్తులు, వరదలకు సంబంధించిన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ వివరాలు 2లో



- అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ
- బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్

## వందశాతం మళ్లీ మనదే అధికారం

**హైదరాబాద్,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వివరాలు 2లో



## వనపర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

- 4వేలకుగా పైగా చనిపోయిన కోళ్లు
- సమాచారం ఇచ్చినా పట్టించుకోని అధికారులు

**వనపర్తి,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే బుధవారం ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో వివరాలు 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావుకు ఊరట

- కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే



**హైదరాబాద్, 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, రాధా కిషన్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే ఇచ్చింది. పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని న్యాయస్థానం స్టే విధించింది. తన ఫోన్ ట్యాప్ చేశారంటూ రియల్టర్ చక్రధర్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. ఈ కేసులో హరీశ్‌రావు వద్ద గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని హరీశ్‌రావు, రాధాకిషన్‌రావు పిటిషన్ దాఖలు చేయగా.. అరెస్టు చేయొద్దని గతంలోనే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈకేసులో ప్రభుత్వం తరఫున వాదనల కోసం లాయర్ సిద్దార్థ లూథ్రా వస్తారని పీపీ తెలిపారు. మరో కేసులో లూథ్రా బిజీగా ఉన్నందున వాదనలకు పీపీ సమయం కోరారు. విచారణను హైకోర్టు మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది.

## సైబర్ నేరాల నుంచి ప్రజలను కాపాడడమే లక్ష్యం

- సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపులో డిజిపి జితేందర్





## పగటి కలలుకంటున్న గులాబీ నేత

- మళ్లీ అధికారంలోకి రావడం కల్ల
- విమర్శలు గుప్పించిన మంత్రి పొంగులేటి




## 24న పిఎం కిసాన్ 19వ వాయిదా చెల్లింపు

# ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘనంగా నివాళి

(మొదటి పేజీ తరువాయి)

తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు. ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.

## వివిధ రాష్ట్రాలకు వరదసాయం నిధులు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఐదు రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశాతో పాటు నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ మోడీ సర్కార్ ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై అందజేసింది. ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడంతో పాటు కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన మిగితా మూడు రాష్ట్రాలకు కలిపి నిధులు రిలీజ్ చేసింది.తాజాగా, కేంద్ర ప్రభుత్వం అదనంగా కేటాయించిన మొత్తం నిధులు రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.08 కోట్లు, తెలంగాణకు రూ. 231. 75 కోట్లు.. త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు, నాగాలాండ్ కు 170. 99 కోట్ల రూపాయలను విడుదలకు నిర్ణయం తీసుకుంది. కాగా, గతేడాది వరదలు, విపత్తు కారణంగా నష్టపోయిన రాష్ట్రాలకు ఇప్పటికే కొన్ని నిధులు విడుదల చేయగా.. నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర బృందాలు పర్యటించి నివేదికలు ఇచ్చిన మరో ఐదు రాష్ట్రాలకు అదనంగా నిధులను కేటాయించింది. అయితే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర సర్కార్ ÷ూఆఖీఈలో భాగంగా 27 రాష్ట్రాలకు రూ. 18,322.80 కోట్లు విడుదల చేయగా.. 18 రాష్ట్రాలకు రూ. 4,808.30 కోట్లు రిలీజ్ చేసింది.

## పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీధర్ బాబు బుధవారం సమీక్ష నిర్వహించారు. గత నాలుగేళ్లుగా ఎ÷-లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. పది శాతం ఎ÷-లాట్లు రిజిస్టరైన లేఅవుట్లలో మిగిలిన ఎ÷-లాట్ల క్రమబద్ధీకరణకూ అవకాశం ఇవ్వనున్నారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లిస్తే 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. నిషేధిత జాబితాలోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దే చెల్లింపులు చేసి ఎ÷-లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి రూ. 4.20 లక్షల కోట్లు జరిమానా వేసిన తప్పులేదు : కేటీఆర్

**సూర్యాపేట,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగపూర్ పార్లమెంట్‌లో రెండు అబద్ధాలు చెప్పిన ఎంపీకి 14వేల డాలర్ల జరిమానా విధించిన విషయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావించారు. మరి కాళేశ్వరం గురించి, రాష్ట్ర అప్పుల గురించి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి, రైతు రుణమాఫీ గురించి, రైతు బంధు గురించి, నాలుగు వేల పింఛన్లు అని, మహిళలకు రూ.2500 అని.. ఇలా 420 అబద్ధాలు చెప్పిన ముసలి నక్క కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి 4.20 లక్ష కోట్ల జరిమానా వేసిన తప్పులేదని విమర్శించారు. పార్లమెంటరీ కమిటీ ముందు అబద్ధాలు చెప్పినందుకు భారత సంతతికి చెందిన సింగపూర్ ఎంపీ ప్రీతమ్ సింగ్ (48)కి అక్కడి కోర్టు జరిమానా విధించింది. ఒక్కో అబద్ధానికి రూ.7వేల సింగపూర్ డాలర్ల చొప్పున.. రెండు అబద్ధాలకు 14వేల సింగపూర్ డాలర్లను కట్టాలని ఆదేశించింది.

## 24న పిఎం కిసాన్ 19వ వాయిదా చెల్లింపు

**న్యూఢిల్లీ, 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 19వ వాయిదాను రైతులకు ఈ నెలలో చెల్లించనున్నట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవచ్చింది. పిఎం కిసాన్ యోజన 19వ వాయిదా చెల్లింపులు ఈ నెల 24 నుంచి జరుగుతాయని ఆ వర్గాలు తెలిపాయి. అదే రోజు ప్రధాని మోడీ బీహార్ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని మోడీ బీహార్‌లో కొన్ని వ్యవసాయ కార్యక్రమాలకు హాజరు కావలసి ఉంది. ఆయన పలు రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రారంభించవచ్చు.




# ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.

# వనవర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

పోద్చేశారు. అయితే నాలు గువేళ్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు. కోళ్లు చనిపోవడంపై రైతు మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు. కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజ మాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది. అయితే బర్డ్ ఫ్లూగా అనుమానించిన శివకేశవరెడ్డి నిన్న చనిపోయిన 500 కోళ్లను గొయ్యి తీసి పాతిపెట్టాడు. దాదాపు 4000 కోళ్లు మృత్యువాత పడటంతో వాటిని కూడా గోతి తీసి పాతిపెట్టాడు రైతు. ఇలా వరుసగా కోళ్లు చనిపోవడంపై పశుసంవర్ధక శాఖ అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామంలో పౌల్ట్రీ రైతులు ఆందోళనకు దిగారు.

# సైబర్ నేరాల నుంచి ప్రజలను కాపాడడమే లక్ష్యం

● సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపులో డిజిపి జితేందర్



**హైదరాబాద్, 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** సైబర్ మోసాల నుంచి ప్రజలను కాపాడడం తమ బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. ప్రతిష్టాత్మక సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సైబర్ నేరాలు పెరిగిపోయాయని.. సైబర్ నేరగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇటీవలే రాష్ట్రంలో దేశంలో వేల సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. చాలామంది అమాయకులు మోస పోతున్నారన్నారు. సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ కి 14 రాష్ట్రాల నుంచి స్టూడెంట్స్, నిపుణులు రావడం సంతోషంగా ఉందని డీజీపీ జితేందర్ తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ బాధ్యతాయుతంగా కలిసి కట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడపాలంటే సైబర్ నేరాల అరికట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. డిజిటల్ భద్రత, భవిష్యత్తుపై సైబర్ సెక్యూరిటీ షెల్డ్ మరిన్ని కార్యక్రమాలు తీసుకురావాలని.. ప్రైవేట్ బ్యాంక్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కమ్యూనికేషన్ ఏజెన్సీస్ టెలికం సిస్టం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటీపీ, ఇన్వెస్ట్మెంట్, బ్యాంక్ అకౌంట్స్ హ్యాకింగ్, ఆ÷-లనైన్ ట్రజెక్షన్స్ ఫ్రెండ్స్, పేరుతో చాలా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సైబర్ నేరాల గురించి ప్రజల్లో మరింత చైతన్యం నింపాలని సూచించారు.

# లింగమతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి పూజలు

● అన్ని మతాలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్‌దని వ్యాఖ్య

**సూర్యాపేట,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** దురాజ్ పల్లిలో జరుగుతున్న లింగమంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం సెక్యూలర్ విధానాన్ని పాటిస్తుందని, అన్ని మతాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. మాది సెక్యూలర్ ప్రభుత్వమని, మాకు అన్ని పండుగలు సమానమేనని అన్నారు. ప్రజలందరికీ సమాన న్యాయం అందించడమే మా ధ్యేయం అని తెలిపారు.బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన ఆయన, ఓట్ల కోసం దేశాన్ని విడగొట్టే పార్టీ బీజేపీ.. వాళ్లకు మా గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. అలాగే, తెలంగాణలో కాంగ్రెస్ పాలన మరింత బలోపేతం అవుతుందని, వచ్చే 20 ఏళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బీసీని సీఎం చేస్తామని చెప్పిన బీజేపీ, ఓ బీసీ నేత పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా అతన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. వాళ్ల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని కోమటిరెడ్డి విమర్శించారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు, ఇప్పుడు వాస్తవాన్ని అర్థం చేసుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి రాకతో దురాజ్ పల్లి లింగమంతుల జాతర వైభవంగా సాగుతోంది.

# గండిపేట సమీపంలో కారు బీభత్సం

**సూర్యాపేట,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నార్సింగి పరిధిలో కారు బీభత్సం సృష్టించింది. శంకర్‌పల్లి నుంచి నార్సింగి వస్తుండగా.. బుధవారం తెల్లవారుజామున గండిపేట్ సమీపంలో సీబీఐటీ కళాశాల వద్ద పిల్లర్‌ను ఢీకొట్టడంతో కారు నుజ్జునుజ్జు అయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు విద్యార్థులకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్పందించిన స్థానికులు వెంటనే వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటన జరిగిన తీరుపై ఆరా తీశారు. అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు.

# వందశాతం మళ్లీ మనదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి' అని కేసీఆర్ సూచించారు. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు.

# పగటి కలలుకంటున్న గులాబీ నేత

● మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

● విమర్శలు గుప్పించిన మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ సీఎం కేసీఆర్ సీజనల్ రాజకీయవేత్త అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. తిరిగి అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారని విమర్శించారు. 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనిపిస్తుందని ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగినప్పుడు, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదా అని నిలదీశారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదని ఆరోపించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించ లేదన్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే పదేళ్ల తన పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమన దిశలోకి తీసుకెళ్లారో తెలుస్తుందని ధ్వజమెత్తారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదన్నారు. ఇవన్నీ మరచిపోయి ఇప్పుడు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. కెసిఆర్ మాటలను ఆ పార్టీ కార్యకర్తలు కూడా నమ్మరని అన్నారు.

# సికింద్రాబాద్ పాస్‌పోర్టు ఆఫీస్‌కు మాజీ సీఎం

**హైదరాబాద్,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయానికి వెళ్లారు. బుధవారం ఉదయం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి తన సతీమణితో కలిసి కేసీఆర్ పాస్‌పోర్టు ఆఫీసు వచ్చారు. తన పాస్‌పోర్టును రెన్యూవల్ చేసుకోనున్నట్లు తెలుస్తోంది. డిప్లమాటిక్ పాస్‌పోర్టును సబ్‌మిట్ చేసి సాధారణ పాస్‌పోర్టును తీసుకునేందుకు కేసీఆర్ పాస్‌పోర్టు కార్యాలయానికి వచ్చారని అధికార వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్‌తో పాటు సతీమణి, జోగినపల్లి సంతోష్ ఆఫీస్‌లోకి వెళ్లారు. దాదాపు అరగంట పాటు రెన్యూవల్ ప్రాసెస్ జరిగింది. పాస్‌పోర్టు రెన్యూవల్ అనంతరం కేసీఆర్ పాస్‌పోర్టు ఆఫీసు నుంచి నందినగర్‌లోని నివాసానికి బయలుదేరి వెళ్లారు. కాగా.. త్వరలో మాజీ సీఎం అమెరికాకు వెళ్తారనే ప్రచారం జోరుగా జరుగుతున్న వేళ కేసీఆర్ పాస్‌పోర్టు రెన్యూవల్ చేసుకోవడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. పాస్ట్‌పోర్టు తీసుకున్న తర్వాత నెలా, రెండు నెలల్లో అమెరికా ప్రయాణం ఉంటుందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే పది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు కానీ, సీఎం అవకముందు కూడా కేసీఆర్ అమెరికా గడప దొక్కిన దాఖలాలు లేవు. మనవడు హిమాన్షు అమెరికాలో ఉన్నతవిద్యాభ్యాసం అభ్యసిస్తున్న నేపథ్యంలో అక్కడకు వెళ్తారని, రెండు నెలల పాటు అక్కడే కేసీఆర్ ఉంటారనే ప్రచారం జరుగుతోంది.



# ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్





**హనుమకొండ, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా ను నియత్రించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలో ఇసుక తరలించే వాగులను ఆకస్మికంగా సందర్శిస్తున్నారు. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ బుధవారం కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల నేరెళ్ళ వాగును సందర్శించి ప్రధానంగా రవాణాదారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ హరికృష్ణను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో వుంచుకోవడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని సీపీ అధికారులకు సూచించారు. **చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన సీపీ ...** అక్రమ ఇసుక రవాణా కట్టడికై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇసుక చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా సిపి ముందుగా తనిఖీ నిర్వహిస్తున్న తీరును సంబంధిత చెక్ పోస్ట్ సిబ్బందిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని, ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయో కూడా తప్పనిసరిగా పరిశీలించాలని. నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# 286వ సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- గిరిజన వేషధారణలో బంజార మహిళలతో కలిసి, సంప్రదాయ నృత్యం చేసిన ఎంపీ డా.కడియం కావ్య
- భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే
- ఎంపీ, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికిన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ సమితి సభ్యులు
- సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు
- త్వరలో కడియం ఫౌండేషన్ ద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ ఏర్పాటు: ఎంపీ డా.కడియం కావ్య



**హనుమకొండ, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ మండలం, శివుని పల్లి గ్రామంలోని పద్మావతి గార్డెన్స్ లో సంత్ సేవలాల్ జయంతి వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, గిరిజన సాంప్రదాయాల ప్రకారం భోగ్ బండార్ సమర్పించారు. ఈ సందర్బంగా ఎంపీ మాట్లాడుతూ...బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశ్శీసులతో, వారి మార్గదర్శకంలో గిరిజన బంజారాలు అభివృద్ధి చెందాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని జంతుబలులు, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచిన నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అని, ఆయన ఆశయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకువెళుంద న్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇచ్చిన మాట ప్రకారం ఏడాది కాలంలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అధిస్తామని తెలియజేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి, రోడ్లు, కమీటిహాల్స్ నిర్మాణానికి తన ఎంపీ లాడ్స్ నుండి నిధులు మంజూరు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు, సమాజం బాగుంటుందన్నారు. త్వరలో కడియం ఫౌండేషన్ ద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా కడియం కుటుంబం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. పూర్వీకుల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని బంజారా ఉద్యోగులకు సెలవులు ఇచ్చామన్నారు. అన్ని వర్గాలు వైశ్యామ్యాలు లేకుండా కలిసికట్టుగా ఉండాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బంజారా పూజారులు, నాయకులు, బంజారా మహిళలు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి: డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ



**నర్సంపేట, ఫిబ్రవరి 19 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆర్టీసి నర్సంపేట డిపో సిబ్బంది ప్రయాణికులకు ఉత్తమ సేవలను అందిస్తూ సంస్థకు ఆధాయాన్ని సమాకుర్చడానికి కృషి చేయాలనీ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ అన్నారు. ఎండీ సజ్జనార్ ఆదేశాలమేరకు నర్సంపేట డిపో లో ఫవర్ అనే శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి ఉద్యోగులకు పలుసూచనలు చేసారు. ఈ తరగతులను పర్యవేక్షణ చేసిన వరంగల్ రిజియన్ డిప్యూటీ ఆర్యం (ఈ )కేశరాజు భాను కిరణ్ మాట్లాడుతూ ప్రయాణికులకు సేవలు అందించేందుకు కండక్టర్లు, డ్రైవర్లు అందుబాటులో ఉండాలని మరియు ఆర్టీసీ సిబ్బంది సహకారంతో మహాలక్ష్మి పథకం విజయవంతంగా నడుస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , యంఎఫ్ ప్రభాకర్ , ఎస్డిఐ వెంకటేశ్వర్లు, సేఫ్టీ వార్డెన్ బాబు, ఏడిసి మల్లికార్జున్ మరియు డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ సమాజానికి దిక్సూచి

- మనందరి ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్
- సేవాలాల్ జీవిత చరిత్రను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి..
- తండాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను
- అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు



**హనుమకొండ, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం బంజారాలకే కాదు మొత్తం సమాజానికే గురువు అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం జఫర్ గడ్ రోడ్డు శివునిపల్లిలోని పద్మావతి గార్డెన్స్ అధికారికంగా నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా నియోజకవర్గ పరిధిలోని బంజార నాయకులు, మహిళలు సాంప్రదాయ దుస్తులలో ఎంపీ, ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి బంజారా మహిళలతో నృత్యం చేసి సందడి చేశారు. సేవాలాల్ జయంతి సందర్బంగా ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో అత్యంత ఉత్సాహంగా సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా, ఆనందంగా ఉందని తెలిపారు. మనందరి ఆరాధ్య దైవం, మన జీవితాలను, భవిష్యత్ ను తీర్చిదిద్దిన మహానుభావుడు సేవాలాల్ మహారాజ్ ని కొనియాడారు. సేవాలాల్ బోధనలు సమాజ శ్రేయస్సుకు ఎంతగానో ఉపయోగపడుతాయాని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సేవాలాల్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించు కుంటున్నామని వెల్లడించారు. గత 30ఏళ్లుగా నన్ను మీరు నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారని మీ ఋణం తీర్చుకోలేనిదని అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని తండాలలో 50కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. 22 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చనని, అలాగే ఒక్కో గ్రామ పంచాయతీలో 25లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు ఇచ్చానని పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రంలో రూ. 2కోట్ల రూపాయలతో బంజారా భవన్ నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రతీ తండాలో సాగు నీరు, త్రాగు నీరు, విద్యా, వైద్య సదుపాయాలు మెరుగు పర్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. తండాల అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని, ఏ సమస్య ఉన్నా పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటానని అన్నారు. సేవాలాల్ చెప్పిన విధంగా మత్తు పానియాలకు దూరంగా ఉండాలని, పిల్లలను బడికి పంపించాలని సూచించారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ని పురస్కరించుకొని బంజారాలకు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా పూజారులు, నాయకులు, బంజారా మహిళలు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాయి పూజిత చిట్ ఫండ్ ఘరనా మోసం..

- పిసిడబ్ల్యూ వార్త కథనానికి బాధితులు ఒక్కొక్కరిగా దారులు కడుతున్నారు
- బాధితురాలు మరియమ్మకు న్యాయం చేయాలని పోలీస్ శాఖకు విన్నపం





**బయ్యారం, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** సాయి పూజిత చిట్ ఫండ్ జనాలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారని, చిట్ ఫండ్ తో ఓసారి మోసపోయామని ,తక్షణమే ఆ సంస్థ ను సీజ్ చేయాలని, సాయి పూజిత చిట్ బాధితురాలు మరియమ్మ తెలిపారు. బయ్యారం మండలానికి చెందిన మరియమ్మ తెలిపిన వివరాల ప్రకారం నా మామయ్య నా పేరు మీద చిట్టి డబ్బులు కట్టినా.. కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా సంవత్సరాల పాటు తిరిగినా ఇవ్వక పోగా.. 2023 ఏప్రిల్ మాసంలో ఎస్ ఐ రమాదేవి పనిచేస్తున్న సమయంలో బయ్యారం పోలీస్ స్టేషన్ పిర్యాదు చేయగా చిట్ యజమాని కట్టిన డబ్బులలో కొర్రీలు పెట్టి, నానా యాగి చేసి , పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగవలసి వచ్చిందని వాపోయారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 సం,,లో మా మామగారు 2 లక్షల రూపాయల చిట్టి వేస్తే దానిలో 60 వేల రూపాయలు కట్టి, చిట్టి పాడిన డబ్బులు ఇవ్వక పోవడంతో బయ్యారం పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ కి ఫిర్యాదు చేయగా డబ్బులు పంచాయతీ బయట చేసుకోవాలని లేని ఎడల చిట్ ఫండ్ యాజమాన్యంపై మేనేజర్ రేపాల నరేష్ పై కేసు పెట్టడం జరుగుతుందని తెలుపడం తో నరేష్ అసలు డబ్బులలో 40 వేల రూపాయలు మాత్రం ఇచ్చి చేతులు దులుపుకున్నాడని ఇతని వల్ల 20 వేల రూపాయలు నష్టపోయామని తెలిపారు. జిల్లాలో కానీ ,మండలంలో కానీ ,ప్రైవేట్ చిట్స్ లో డబ్బులు వేయకూడదని, వేస్తే నిలువనా ముంచేస్తారని ఆమె అన్నారు. కూలి,నాలి చేసుకుంటా ఉన్నవారే కాకుండా చదువుకున్న వారు, ప్రభుత్వ ఉద్యోగులకు కూడా భలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై పోలీస్ శాఖ దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి

**హనుమకొండ, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట మండల 45 డివిజన్ పరిధిలో ఉన్న కుమ్మరిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్మెట రాజు నర్మెట కృష్ణవేణి (మహిళా అధ్యక్షురాలు) అత్తమ్మ అయిన నర్మెట బుచ్చమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్య బారిన పడి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకొని, బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, భరోసానిచ్చి, ఆర్థిక సాయం అందించారు. కర్ర హరీష్ రెడ్డి వెంట కుమ్మరిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు మాతంగి రవి, సీనియర్ నాయకులు దామెరుప్పుల సాంబయ్య, ప్రణయ్, కృష్ణ హరీష్‌లు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు




**హనుమకొండ, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** 27న జరగనున్న వరంగల్, నల్గొండ, ఖమ్మం, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా.., సుబేదారి లా కాలేజీలో ఉన్న పోలింగ్ సెంటర్ ను సుబేదారి సీఐ సత్యనారాయణ రెడ్డి సిబ్బందితో కలిసి పరిశీలించారు. బుధవారం ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకో కుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేస్తున్నామని సీఐ తెలిపారు.

# మాజీ మంత్రి హరీష్ రావుకు జాతర ఆహ్వాన పత్రిక అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రాపురం బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావును కలిశారు. రామచంద్రపురం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఆహ్వాన పత్రికను మాజీ మంత్రికి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, రామచంద్రపురం కురుమ సంఘం అధ్యక్షులు తొంట నరసింహ, ఒగ్గు రవి, క్రాంతి కిరణ్ కురుమ, తదితరులు పాల్గొన్నారు.

# రాణి రుద్రమ,రాణా ప్రతాప్ రెడ్డిని గరికపాటి మోహన్ రావు పరామర్శ

**నర్సంపేట ఫిబ్రవరి 19, (పీసీడబ్ల్యూ న్యూస్):** బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి మరియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి గోగుల జయశ్రీ ఇటివల మృతి చెందిన విషయం తెలుసుకొని నర్సంపేటలోని వారి స్వగృహానికి వెళ్లి జయశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు వారి వెంట బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపెల్లి నరసింహరములు, జిల్లా నాయకులు అజ్మీర శ్రీనివాస్, ఆబోతు రాజు యాదవ్, బాదం రంజిత్, యువ మోర్చ నాయకులు కొంకిస విఘ్నేష్ గౌడ్, సన్నిహితులు నియోజకవర్గ నాయకులు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







## కిష్టస్వామి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి....

**గన్నేరువరం,ఫిబ్రవరి19 (పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన సుధగోని కిష్టస్వామి గౌడ్ కుటుంబాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం పరామర్శించారు.ఈ సందర్భంగా కిష్టస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, పులి కృష్ణ, అంతగిరి వినయ్ కుమార్, నాగపురి శంకర్, దొమ్మాటి మల్లయ్య, తాళ్లపల్లి శ్రీనివాస్, సుధగోని మల్లేశం గౌడ్, తాళ్లపల్లి రవి, సుధగోని సాయితేజ పాల్గొన్నారు.

## నన్ను గెలిపిస్తే మండలిలో పట్టభద్రుల గొంతుకనైత

**- బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అంజిరెడ్డి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హంబక్ హామీలుయూత్ డిక్లరేషన్ పేరిట ఓట్ల కోసం వేషాలు2 లక్షల ఉద్యోగాల భర్తీ ఎక్కడ .నిరుద్యోగ భృతి ఇచ్చామన్న హామీ ఏమైంది.యూత్ కమిషన్ ఏర్పాటు ఏ దిశలో ఉంది.75% స్థానిక రిజర్వేషన్ల అమలు ఏ పరిస్థితిలో ఉంది.ప్రశ్నిస్తున్న తెలంగాణ యువతకు అండగా నిలబడతామండలిలో యువత గొంతుకనై పోరాడుతా పట్టభద్రులారా! మీ భవితకు పట్టం కట్టడానికిరాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలోమీ మొదటి ప్రాధాన్యత ఓటును నాకు వేసి గెలిపించండి అని అన్నారు.

## ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న సోషల్ వారియర్ విజయేందర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు పట్టణం లోని గౌతమ్ నగర్ కాలనీలో మరాఠ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ జయంతి ఉత్సవంలో పాల్గొనడం ఘనంగా నివాళులు అర్పించారు. ఛత్రపతి శివాజీ ఆలోచనా విధానాలు అనుసరణీయమని అయన అన్నారు.

## పింగళి శ్రీపాల్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

**బయ్యారం,ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** పి.ఆర్.టి.యు.టీ.ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బయ్యారం మండల శాఖ అధ్యక్షులు మోహన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించి ఎన్నో జీవోలను తీసుకొచ్చిన సంఘం పిఆర్టియు అని రాబోయే రోజుల్లో మరి కొన్ని జీవో లతో పాటు ఉపాధ్యాయ సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ కోఆర్డినేటర్ రామారావు, మండల ఉపాధ్యక్షులు రవి , శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో 12వ ఛత్రపతి శివాజీ కేసరి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్

**● హాజరైన MDR ఫౌండేషన్ కో-ఫౌండర్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పృథ్వీరాజ్ ● పోటీలను ఆసక్తిగా వీక్షించి, విజేతలకు అభినందనలు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్ చెరువులో దంగల్ కుస్తీ పోటీలు పృథ్వీరాజ్ త్వరలో పటాన్ చెరువులో కుస్తీ పోటీలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, ముఖ్యంగా కుస్తీ వంటి సంప్రదాయ క్రీడలకు ప్రోత్సాహం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. పటాన్ చెరువులో జరిగే ఈ పోటీలు స్థానిక మరియు రాష్ట్రస్థాయి రెజ్లర్లకు గొప్ప అవకాశంగా మారనున్నాయని తెలిపారు.గతంలో రద్దైన MDR_దంగల్ ".2020 మార్చి 23న MDR దంగల్" పేరిట పెద్ద ఎత్తున కుస్తీ పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినప్పటికీ, కోవిడ్-19 మహమ్మారి ప్రభావంతో ఆ పోటీలు రద్దయ్యాయి. అయితే మరోసారి ఈ పోటీలను నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పృథ్వీరాజ్ తెలిపారు.కుస్తీ- ప్రాముఖ్యతపై- పృథ్వీరాజ్- మాటలు .ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, కుస్తీ కేవలం శారీరక శక్తినే కాదు, మానసిక స్థైర్యాన్ని, క్రమశిక్షణను పెంచే క్రీడ అని వివరించారు. యువత ఈ క్రీడను అభ్యసించి తమ శరీరదారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కుస్తీ పోటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని యువ రెజ్లర్ల ప్రతిభ వెలుగులోకి వస్తుందని, అందుకే ఇలాంటి పోటీలను అధికంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ పోటీలు రాష్ట్రస్థాయిలో ప్రముఖ రెజ్లర్లను ఆకర్షించడమే కాకుండా, దేశవ్యాప్తంగా రెజ్లింగ్ అభిమానులను తనవైపుకు తిప్పుకుంటాయని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

## సనాతన ధర్మ పరిరక్షకుడు హిందు సామ్రాట్ సర్వ మానవాళికి దిక్సూచి ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి శుభాకాంక్షలు గడీల శ్రీకాంత్ గౌడ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పటాన్ చేరు నియోజవర్గం పాశమైలారం గ్రామ పరిధిలోని ఛత్రపతి శివాజీ యువసేన వారి అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన పటాన్ చేరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క అజేయమైన స్ఫూర్తి, ధైర్యం మరియు తన ప్రజల పట్ల నిబద్ధత తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని ఆయన అన్నారుశివాజీ మహారాజ్ శౌర్యం మరియు నీతి స్ఫూర్తి మన హృదయాలను బలంగా మరియు దృఢ సంకల్పంతో నింపలని ఆయన అన్నారుశివాజీ మహారాజ్ స్ఫూర్తితో న్యాయం, సమానత్వం మరియు మన దేశ అభ్యున్నతి కోసం మనం అందరం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారుశివాజీ మహారాజ్ ప్రతిభ యుద్ధంలోనే కాదు, పరిపాలనలోనూ ఉందని,ఆయన సమర్థవంతమైన పాలనను స్థాపించాడు, ఆదాయ సేకరణలో సంస్కరణలను అమలు చేశాడు, మరియు క్రమశిక్షణ కలిగిన సైనిక నిర్మాణాన్ని నిర్వహించాడని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో నవీన్ రెడ్డి,వీరేష్ గౌడ్,సంతోష్,బుమేష్, వినోద్,వేణుగోపాల్, మరియు శివాజీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ అక్క మహంకాళి సహిత కామరతి బీరప్ప విగ్రహ ప్రతిష్టాపన

**● పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ అక్క మహంకాళి సహిత కామారతి బీరప్ప విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. హాజరైన మాజీ వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, లింగారెడ్డి, మెరాజ్ ఖాన్, సందీప్, రామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు.

## ఈ-బైక్ షోరూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...



**గన్నేరువరం,ఫిబ్రవరి19(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండల కేంద్రంలో శ్రీ విహార్ ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్ ను మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు ఆదరణ పెరుగుతోందన్నారు. పెట్రోల్, డీజిల్‌తో నడిచే వాహనాలకు ప్రత్యామ్నా యంగా ప్రజలు ఈవీలపై మొగ్గు చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. అందుకే రోజురోజుకు ఎలక్ట్రిక్ బైక్ లకు డిమాండ్ పెరుగుతోందన్నారు. డిమాండ్ కు అనుగుణంగా తయారీ సంస్థలు కొత్త ఫీచర్లతో అనేక మోడళ్లను మార్కెట్ లోకి ప్రవేశపెడుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్యక్రమంలో విహార్ ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్ యజమాని బుర్ర శ్రీధర్, గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ జిల్లా నాయకులు పులి కృష్ణ, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అంతగిరి వినయ్ కుమార్, అనంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీకాంత్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్ , పార్టీ నాయకులు బొడ్డు సునిల్, దొగ్గని ప్రదీప్,నల్ల చంద్రారెడ్డి, తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి బైక్ డ్రైవ్ చేశారు.

## ఆపద మొక్కుల వాడు గోవిందుడు

**● బ్రహ్మండ నాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: నీలం మధు ముదిరాజ్..**
**● బొల్లారంలో వైభవంగా భూ సమేత వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు.. ● పూర్ణకుంభంతో నీలం మధుకు ఘన స్వాగతం పలికిన అర్చకులు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆపద మొక్కుల వాడు అనాథ రక్షకుడు భక్తుల కోర్కెలు తీర్చే కలియుగ దైవం వేంకటేశ్వరుడు అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం పటాన్చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సుజాతమహేందర్ రెడ్డి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆయన స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో నీలం మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ దేవాలయాలలో నిర్వహించే ఉత్సవాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకుంటే పోటీ ప్రపంచంలో పెరుగుతున్న ఒత్తిడిని జయించవచ్చన్నారు. వెంకటేశ్వర స్వామి కోరిన కోర్కెలు తీర్చే కోనేటి రాయుడని, ఆ బ్రహ్మండ నాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, కార్మిక సంఘం నాయకులు వరప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు తలారి కృష్ణ,శంకర్, రాజ్ గోపాల్,ధర్మ రావు,బాలరాజు, ఆలయ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## చెప్పులు కుట్టిన చేతులే చరిత్ర రాస్తాయి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ మాట అక్షర సత్యం చేసిన ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం.తండ్రి చెప్పులు కుట్టాడు ఆ చెప్పులను రాత్రులు తండ్రితో పాటు ఇంటికి చేరవేసేవారు.వేసుకోవడానికి బట్టలు లేవు తినడానికి పస్తులు ఉండే పరిస్థితి.తన తల్లి చాలాసార్లు మంచినీళ్లతోనే కడుపు నింపుకున్న రోజులు.డప్పు కొట్టడానికి వెళ్తే లోపలికి రానివ్వని పరిస్థితి ఎన్నో అవమానాలు.స్కూల్లో బల్ల మీద కూర్చుంటే తన్ని కింద కూర్చో పెట్టిన పరిస్థితి. ఇవన్నీ పురుషోత్తం చదువు నుండి దూరం చేయలేదు .మొదటి బహుమతి :- ఏడో తరగతిలో మంచి మార్కులు వచ్చినందుకు "ఆ ఊరిలో పెద్దాయన చిరిగిపోయిన సిల్క్ లుంగీ పేపర్లో చుట్టి ఇచ్చిన వైనం"అలాగే ఉస్మానియా యూనివర్సిటీ PG ఎకనామిక్స్ చేసి కండక్టర్ ఉద్యోగం చేసిన మొదటి వ్యక్తిగా చెప్పుకోవచ్చు.అక్కడ ఉన్న అసమానతలు వాళ్ళ హక్కుల కోసం పోరాటాలు చేసి కొంత ఆర్టీసీ కార్మికుల లో కూడా న్యాయం చేశారని చెప్పొచ్చు. ఆ ఉద్యోగం అక్కడి తో ఆపేసి మరలా ఉన్నత విద్య వైపు ప్రయాణం మొదలు.ఎంఫిల్ గోల్డ్ మెడల్ ఇది కూడా అప్పట్లో మన వాళ్ళలో చరిత్ర.అదే ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టర్ చేసి ఆచార్యుడయ్యారు.పురుషోత్తం ఎన్నో అవమానాల పరిస్థితి నుంచి ఈ స్థాయికి వచ్చానని అక్కడితో ఉండలేదు1998లో పేదలకు ప్రభుత్వం గుడిసెలు వేయించి పేదలు తరుపున పోరాటాలు చేశారు మాదిగ ఆత్మగౌరవ పోరాట సమితి.1997 లో తెలంగాణ రాష్ట్ర పోరాట సమితి స్థాపించారు. తన రచనల, మాటల ద్వారా పాటల ద్వారా తెలంగాణ ఉద్యమానికి బాసటగా నిలిచారు. తెలంగాణ యాక్షన్ కమిటీ చైర్మన్ గా కూడా పనిచేశారు.తెలంగాణలో ఆయనకంటూ ఒక పేజీ ఉంది.'తెలంగాణ చరిత్రలో పురుషోత్తముడు ఉన్నారు".త్వరలో ఒక మీటింగ్ ద్వారా అయన "మాయని గాయాలు" ఏమిటో తెలుసుకుందాం.ప్రతి ఒక్కరూ అది లేదు ఇది లేదు అనే వంకలు చెబుతూ ఏమి సాధించలేమని నిస్సహాయతలో ఉండే వారిని పురుషోత్తం ప్రశ్నిస్తున్నారు.పురుషోత్తం జీవితం మిమ్మల్ని ప్రేరేపిస్తుంది.చదువుకోవడమే కష్టం అనుకుని జీవితాలు నుండి వచ్చిన పురుషోత్తం ఉన్నతుడై ఈరోజు తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ గా ఉన్నారు.చివరగా... మా ఊరిలో ఒకప్పుడు మనవారిని అంటరాని వారిగా చూస్తూ దూరంగా వెళ్లేవారు.పురుషోత్తం వస్తే అదే ఇంటికి అందరూ వచ్చి భోజనం చేయాల్సిందే.మార్పు అంటే చదువు ద్వారా మాత్రమే. ఇది మాత్రమే నిజం.

## కాంగ్రెస్‌లో యూత్ కాంగ్రెస్ కీలకం

**● నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్**




**నర్సంపేట, ఫిబ్రవరి 19 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి నేతృత్వంలో ఈనెల 16నుండి 18 వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్ లోని మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఓ రిసార్ట్ లో జరిగిన సోనియమ్మ కుటీరం యువ క్రాంతి బునియాది శిక్షణ తరగతుల సమావేశానికి హాజరు కావడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ నాకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశాన్ని కల్పించి, మూడు రోజుల పాటు హైదరాబాదులో జరిగిగే శిక్షణ తరగతుల్లో పాల్గొనే గొప్ప అవకాశాన్ని అందించిన జనహృదయనేత నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నర్సంపేట శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి కి నా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు, కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ చాలా కీలకమని యూత్ కాంగ్రెస్ లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్థవంతంగా చురుగ్గా పని చేస్తారో వారికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలా మంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారేనని శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మాట్లాడిన మాటలని ఆయన గుర్తు చేశారు, అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజా పాలన అందిస్తున్న పథకాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా యూత్ కాంగ్రెస్ నాయకులు అడుగులు వేయాలని సూచించారు, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి దివెది జీ, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సైద్ ఖాలీద్ అహ్మద్ జీ, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ తరగతుల సర్టిఫికెట్, యూత్ కాంగ్రెస్ బ్యాగ్, బహుమతులను, తీసుకోవడం జరిగిందని వారు మాట్లాడుతూ అన్నారు.

# సామాజిక న్యాయమే ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు

● భవిష్యత్తు అంతా నిరుద్యోగులు ● పట్టపద్రుల సంక్షేమమే ● తెలంగాణలో సువర్ణాక్షరాలతో కుల గణన ● పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్



**కరీంనగర్,ఫిబ్రవరి19(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి (వివిఎన్ఆర్) గెలుపు సామాజిక న్యాయం, రాజ్యాంగ స్ఫూర్తికి విజయమని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ అన్నారు. కరీంనగర్లోని ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో సువర్ణాక్షరాలతో మేమెంతో మాకు అంత అనే కుల గణన కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆచరణలోకి తెచ్చి ముస్లిం రిజర్వేషన్ కు చట్టబద్ధత తీసుకొచ్చిందన్నారు. 29 రాష్ట్రాల్లో చారిత్రాత్మక ఘనత సాధించింది తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వమే నన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం గత ఎన్నికల్లో నిరుద్యోగులు యువత విద్యార్థులతో కలిసి 90 నియోజకవర్గాల్లో బస్సు యాత్ర చేపట్టగా అన్ని వర్గాల ప్రజలు స్వాగతించి జేజేలు కొట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను పూర్తిగా ప్రక్షాళన చేయడం జరిగిందన్నారు. 11,000 పైచిలుకు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. లీకేజీ ప్యాకేజీల కమిషన్ ను తీసివేసి కొత్త కమిటీ వేయడం జరిగిందన్నారు. త్వరలో గ్రూప్స్ ఫలితాలు వెలువడనున్నాయని, ఇది నిరుద్యోగుల ఉద్యోగుల ప్రజాస్వామ్య ప్రభుత్వమని పేర్కొన్నారు. తెలంగాణలో సామాజిక స్వేచ్ఛ స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో విశ్వాసము ఉందని వారు ప్రజల్లో ఉండకుండా కనుమరుగవుతారని, ఆ కోవలోనే టీఆర్ఎస్ అధినేత కేసిఆర్ శకం ముగిసింది అన్నారు. తెలంగాణ పోరాట లక్ష్యాన్ని, మరో వీరుల ఆకాంక్షలను ఆయన విస్మరించారన్నారు. టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా తెలంగాణ కన్నతల్లినే మార్చాడన్నారు. నిరుద్యోగులు, మేధావులు, పట్టభద్రులు, ప్రజాస్వామ్య వాదులు కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట శ్రీకృష్ణ, అజీజ్ తదితరులున్నారు.



## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**గంగాధర ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో హిందువుల ఆరాధ్య దైవం హిందూ సామ్రాజ్యం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మరాఠా యోధుడు ఓటమి ఎరుగని ధీరుడు కాషాయ దళపతి శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి సందర్భంగా గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో గ్రామ, మండల హిందూ సంస్థల ప్రతినిధులతో కలిసి శివాజీ విగ్రహానికి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి శ్రీరామ్ మధుకర్,హర్ష రాజు,సదాల భాస్కర్,గుంటి సంజీవ్,శ్రీపతి రాజేంద్రప్రసాద్,పెంచాల చందు, కోలా అశోక్ వాడ్నాల రాజు మిట్ట మధు రేండ్ల శ్రీనివాస్ జంగిలి మహేందర్,మోతే శ్రీహరి రెడ్డి గుండా సందీప్,బైరి ప్రభాకర్ రెడ్డి, కొక్కుల సుధాకర్, తూము రాజు, గుండా అఖిల్,తాళ్ల రాజశేఖర్, మాదం శంకర్,కొప్పుల రాజశేఖర్, నరాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ పట్టణంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు, సంగమేశ్వర్, సదాశివపేట్ మండల అధ్యక్షులు ఆదిత్య, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేన్, మాజీ అధ్యక్షులు, శ్రీనివాస్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **ఎమ్ఆర్ఎఫ్ ఉద్యోగు లకు పరామర్శ.** సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ మండల పరిధిలోని **ఎమ్ ఆర్ ఎఫ్**అంకెన్ పల్లి ప్లాంట్ లో దాదాపు 300 మంది ఉద్యోగులను యాజమాన్యం అన్యాయంగా తొలగించడం చాలా బాధాకరం అని అన్నారు. యాజమాన్యం ఉద్యోగుల కుటుంబాలను రోడ్డున పడెయ్యడం దారుణం. తొలగించబడిన ఉద్యోగులను కలిసి నా సంపూర్ణ మద్దతు తెలియజేయడమైంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు, మండల అధ్యక్షులు ఆదిత్య , మాజీ టౌన్ అధ్యక్షులు మరియు బిజెపి, బిజెవైయం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అమీన్ పూర్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. పటాన్ చెరువు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీలో ఇవాళ నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకల్లో పాల్గొనడం జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్, ఎడ్ల రమేష్, పట్టణ అధ్యక్షులు అనిల్ చారి, అగరెడ్డి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

● ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్



**నర్సంపేట, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నర్సంపేట మండలంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల నుండి బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి లు అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ ను హారతితో ఆహ్వానించగా బీసీ సంఘాల నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ నర్సంపేట మండల వ్యాప్తంగా ఉన్న అన్ని హైస్కూల్లు, జూనియర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లి అక్కడ ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులను కలిసి మొదటి సారి జరుగుతున్న ఈ ఉపాధ్యాయ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నన్ను మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బి.శ్యామ్ కుమార్ యాదవ్, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, జిల్లా అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్, ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి మరియు చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా కార్యదర్శి మరుపల వీరస్వామి, జిల్లా నాయకులు నీలారపు నరేందర్, సాంబరాతి మల్లేశం, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, గ్రామ అధ్యక్షురాలు ముంజలక్ష్మి, నల్లబెల్లి మండల నాయకులు నీల సుధాకర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్, కొడకండ్ల శ్యామ్, రాజు, ముకేశ్, మోయిద్,తదితరులు పాల్గొన్నారు



## స్కూల్స్, బ్యాంక్, హాస్పిటల్స్ వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మీ ఓటు వేసి గెలిపించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్...



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్, మెదక్ పట్ట భద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డిని ఈనెల 27 వ తేదీ నాడు ఉదయం 8 నుండి సాయంత్రం 3 వరకు జరుగబోయే ఎన్నికలలో సీరియల్ నెం 2 మొదటి 1 ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో నగరంలోని వాణి నికేతన్ స్కూల్, కేకే స్కూల్, గాయత్రి బ్యాంక్, హాస్పిటల్స్ డా,, ల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి మీ ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ నుండి నేహాల్ అహ్మద్, లేయిాక్, ఖాద్రీ, ముస్తాక్ అహ్మద్, మొహమ్మద్ కలిముద్దీన్, ఆరిఫ్ ఖాన్, కె రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను బిఆర్ఎస్ మండల నాయకుల పరామర్శ



**ఖానాపురం, ఫిబ్రవరి 19 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండలంలోని వేపచెట్టు తండా గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు సభ్యులు బానోత్ రాజు మృతి చెందగా మృతదేహానికి నివాళులు అర్పించి,మృతిని కుటుంబ సభ్యులు కానిస్టేబుళ్లు బానోత్ యాకు,బానోత్ సంపత్, కరెంటు ఆపరేటర్ బానోత్ వెంకన్న ను పరామర్శించారు. ఖానాపురం గ్రామ వాస్తవ్యులు వేములపల్లి వెంకటేశ్వరరావు మృతిచెందగా మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఖానాపురం గ్రామ వాస్తవ్యులు,బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మేరుగు శ్రీనివాస్ గౌడ్ మృతిచెందగా నివాళులర్పించి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ వేప చెట్టు తండా మాజీ సర్పంచ్ భూక్య పద్మావతి ఖానాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ , పార్టీ నాయకులు గుగులోతు బాలు నాయక్, బోడ పూలు నాయక్,మర్రి రామస్వామి,వల్లెపు శ్రీనివాస్, గంగాపురం రాజు,వడ్డె రాజశేఖర్, తేజావత్ రెడ్డి, భానోత్ బిక్షపతి,రాజు,లక్ష్మన్, భానోత్ విజయ్, హేమ, సంతోష్,రమేష్

## హిందువుల ఐక్యతే ఛత్రపతి శివాజీ జీవిత సందేశం

● కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19(పీసీడబ్ల్యూ న్యూస్):** హిందువుల ఐక్యతే ఛత్రపతి శివాజీ జీవిత సందేశమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. హిందూ రాజ్య స్థాపన కోసం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం జీవితాంతం పాటుపడిన మహనీయుడు శివాజీ అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి కరీంనగర్ లోని తన కార్యాలయంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డితో కలిసి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ శివాజీ మహారాజ్ జీవితం నుండి మనం స్ఫూర్తి పొందాల్సిన ప్రధాన అంశం హిందూ ఐక్యత. హిందువులందరూ సంఘటితంగా లేకపోతే ఎట్లాంటి ప్రమాదాలు వస్తాయనేది ఆ రోజే శివాజీ చెప్పిండు. హిందూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు ఆనాటి నుండి ఈనాటి దాకా జరుగుతూనే ఉన్నయ్. శివాజీ మహారాజ్ చరిత్ర మీ అందరికీ తెలుసు. శివాజీ మహారాజ్ అందరిలాంటి మామూలు రాజు కాదు. అందరి రాజవంశీయుల్లాగే వారసత్వంతో సింహాసనం మీద కూర్చోలేదు. మొఘల్స్ చక్రవర్తులు ఆనాడు మత దురహంకారంతో భరతమాత మీద, హిందూ ధర్మం మీద దాడులు చేస్తుంటే ఎదిరించిన వీరుడు శివాజీ తల్లి జిజియా బాయి, గురువు బాటలో నడిచిన శివాజీ హిందూ ధర్మ రక్షణ కోసం తన చివరి శ్వాస వరకు పోరాడారు. తన 17వ ఏటనే యుద్ధ భూమిలోకి అడుగుపెట్టి శత్రువులను చీల్చి చెండాడిన యోధుడు. ఔరంగజేబుకు చుక్కలు చూపించి హిందూ రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు. శివాజీ మహారాజ్ చరిత్ర నుండి నేటి తరం స్ఫూర్తి పొందాల్సిన అంశాలెన్నో ఉన్నాయి. శివాజీ మహారాజ్ స్ఫూర్తితో మనమంతా ఐక్యంగా ఉండాలె. హిందువులంతా ఐక్యంగా ఉండటమే శివాజీ మహారాజ్ కు నిజమైన నివాళి. **జబ్బాపూర్ ఘటనపట్ల బండి సంజయ్ దిగ్భ్రాంతి** వర్గల్ మండలం జబ్బాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా జెండా ఎగరేస్తుండగా అనుకోకుండా కరెంట్ వైర్లను తాకి నిప్పు రవ్వలు చెలరేగడడంతో ప్రశాంత్ అనే యువకుడు మరణించడంపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రశాంత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు.

## నిజమైన రైతు రాజు శివాజీ మహారాజు



**ముంబై ఫిబ్రవరి 19 (పీసిడబ్ల్యూ న్యూస్):** ముంబై పశ్చిమ విలేపార్లేలోని నాకా వద్ద మజ్దూర్ మజ్దూర్ భాయ్ భాయ్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం శివాజీ మహారాజ్ గారి 395వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆరంభంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాయకులు భీంరత్న మాలజీ ఛత్రపతి పై పోవాడ (పద్యం) వినిపించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు చౌవల్ రమేష్ మాట్లాడుతూ రాజే శివాజీ కాలంలో తామందరం వ్యవసాయ రంగంలో ఉన్నమన్న విషయాన్ని మరిచి పోవద్దన్నారు. ఐతే ఆ సమయంలో ఛత్రపతి తన పాలనలో అనగా 1642 నుంచి 1680వరకు అనేక రైతు అనుకూల విధానాలను అమలు చేశారన్నారు. కొత్త భూ రెవెన్యూ వ్యవస్థను ప్రవేశ పెట్టారు. రెవిన్యూ అధికారుల అణచివేత నుంచి సామాన్య బహుజన రైతులను రక్షించారు. పంటలకు చెరువుల నుంచి కాలువలు, నేటి పారుదల సౌకర్యాలను అభివృద్ధి చేసిన ఘనత మహారాజ్ దేనని కొనియాడారు. అందుకే మహారాష్ట్రలో "రయతే చే రాజే " అంటూ శివాజీ మహారాజ్ ను కొలుస్తారు కొనియాడుతారు కిర్తిస్తారని అందుకే ఆయన దేశానికి నిజమైన రైతు రాజు అని రమేష్ పేర్కొన్నారు. ఈ జయంతిలో చౌవల్ సరిత, లక్ష్మీప్రియ చౌవల్, బాబు బందేల, అరేలి చంద్రయ్య, శ్రీరాం కాశయ్య, ఇందారపు శ్రీనివాస్ బెస్త, వర్దవెల్లి రమేష్ రజక, రాంజీ నౌగడే, జంగా వీణయ్య, ముకేష్ కుమార్, నర్సింగ్ సేతి,విజయ్ గౌరి, నరపాక లక్ష్మణ్ మహారాజ్, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

## ప్రజల అవగాహన కొరకే మోడల్ హౌస్ నిర్మాణం

- గృహ నిర్మాణ శాఖ డిఈ రాజయ్య

**నర్సింహులపేట, 19 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకే మోడల్ హౌస్ నిర్మాణం చేపడుతున్నట్లు గృహ నిర్మాణ శాఖ డిఈ రాజయ్య తెలిపారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి స్థానిక ఎంపీడీఓ కిన్నెర యాకయ్యతో కలిసి ముగ్గు పోశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా ఇల్లును నిర్మించాలనే ప్రభుత్వ ఉద్దేశంతో ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందా.. అనే సందేహం ప్రజల్లో నెలకొందని దీనిని నివృత్తి చేయడానికే ప్రజలకు అవగా హన కల్పించే విధంగా మోడల్ హౌస్ నిర్మాణం చేపడుతు న్నామని,అన్ని హంగులతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేస్తామ న్నారు. ఇంటి నిర్మాణ కొలతలు 400 చదరపు అడుగుల విస్తీర్ణ ంతో ఇంటి నిర్మాణం చేపట్టనున్నామని రెండు తలుపులు, రెండు కిటికీలు,ఒక వెంటీ లేటర్ ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తునట్లు తెలిపారు.



# సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మాట నిలుపుకుంటున్న ప్రజా ప్రభుత్వం

- ఏడాదిలో 50 వేలకు పైగా ప్రభుత్వ కొలువులు
- నిరుద్యోగులకు అండగా ప్రజా ప్రభుత్వం
- పట్టభద్రుల మద్దతు కాంగ్రెస్‌కే
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం: నీలం మధు ముదిరాజ్..



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక మరియు పట్టభద్రుల ఆత్మీయ సమావేశం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏడాదిలోనే 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం గజ్వేల్ పట్టణంలోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జ్ తుంకుంట నర్సారెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల, పట్టభద్రుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నీలం మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను తీవ్రంగా వంచించిందని ఆరోపించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన జీవన్ రెడ్డి నిరుద్యోగుల పక్షాన నిలబడి బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసాలపై పోరాటం చేశారన్నారు. నిరుద్యోగుల మద్దతు తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అనుగుణంగా ఒక్క ఏడాదిలోనే 56 వేలకు పైగా కొలువులు ఇచ్చి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిందని తెలిపారు.పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందన్నారు. ఒక వైపు వరుసగా ఉద్యోగ నోటిఫికేషన్ లు ఇస్తూనే మరొక పక్క రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకుని వస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్న విషయాన్ని గమనించాలని కోరారు.గత నెలలో దావోస్ వేదికగా జరిగిన సదస్సులో రూ.1.64 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చిన విషయాన్ని ఆయన ఉదహరించారు.యువత కు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లను ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పట్టభద్రులు నిరుద్యోగులు మద్దతు కాంగ్రెస్ పార్టీకే లభించిందని ప్రస్తుతం జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ను పట్టభద్రులంతా కచ్చితంగా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని దీమా వ్యక్తం చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ నిరుద్యోగుల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు మద్దతునిచ్చి పట్టబద్రులంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి , డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్ష రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, పట్టభద్రులు,మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**జగిత్యాల,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** అక్రమ ఇసుక రవాణా మరియు మైనింగ్‌ను నిరోధించడానికి ప్రతి మండల స్థాయిలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీం. జిల్లా పరిధిలోని అక్రమ ఇసుక రవాణా ను నియత్రించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట మరియు అరెపెల్లి గ్రామాల్లోని గోదావరి నది ఇసుక రీచ్ వాగు లను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. అక్రమ ఇసుకను రవాణా చేసే లారీలు మరియు ట్రాక్టర్లను తనిఖీ చేయడానికి అనేక ప్రదేశాలలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని,అక్రమ ఇసుక రవాణా మరియు మైనింగ్‌ను నిరోధించడానికి ప్రతి మండల స్థాయిలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా కు పాల్పడే వారి పై కేసులు నమోదు చేయడం తో పాటుగా వాహనాల ను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. గోదావరి నది తీరంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 4 ట్రాక్టర్లు ఇసుక లోడు తో ఉన్న వాహనాలను స్వయంగా పట్టుకున్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పూలమాలు వేసిన బోగ శ్రావణి



**జగిత్యాల,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక మంచినీళ్ళ బావి వద్ద గల శివాజీ విగ్రహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, నియోజకవర్గ ఇంచార్జ్ %ణతీ%. బోగ శ్రావణి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల బిజెపి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు జిల్లా కోశాధికారి దశరథరెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, జ్యోతి రెడ్డి, గాదాసు రాజేందర్, దూరిశెట్టి మమత, కడార్ల లావణ్య, మామిడాల కవిత, చేనాది మాధురిమ, గడ్డల లక్ష్మి, కుక్కల శ్రీకాంత్(టిల్లు), జంబుక శివ మరియు చత్రపతి శివాజీ యూత్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## లక్ష్మీ గణపతి మందిరంలో ఘనంగా గణనాథునికి అంగరంగ వైభవంగా సహస్ర కలశాభిషేకం ఫల పంచామృతాభిషేకాలు



**జగిత్యాల,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గణపతి మందిర 24వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం. మూలమూర్తి శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి సహస్ర కలశాభిషేకం, పలు పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, స్వామివారి వైధిక క్రతువులను శ్రీమాన్ నంబి వేణుగోపాల చారి కౌశిక, తిగుళ్ళవిశ్వనాథ శర్మ, ఆలయ అర్చకులు శంకర్ శర్మ లు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ఫల పుష్పాలతో చక్కగా అలంకరించి మంగళహారతులను సమర్పించారు. విశేష సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని గణనాథునికి అభిషేకాలను తిలకించి నేత్రానంద భరితులయ్యారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అన్నప్రసాదాన్ని ఇతర చేశారు. ఆలయ సభ్యులు కోటగిరి శ్రవణ్ కుమార్, కన్వీనర్ జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతీరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జి ఆర్ దేశాయ్, కోటగిరి రవీందర్, జక్కుల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం భక్తులు పాల్గొన్నారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దారుణ హత్య

**భూపాల్ పల్లి, 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాత్రి భూపాలపల్లి లోని రెడ్డి కాలనీ వద్ద 15 వార్డు కౌన్సిలర్ భర్త నాగవెల్లి రాజలింగమూర్తి పై గుర్తుతెలియని దుండగులు కత్తులతో దాడి చేసి హత్య చేసిన ఘటన ఆ ప్రాంతవాసులను భయభ్రాంతులకు గురి చేసింది. అగంతకులు చేసినదాడిలో ఆ వ్యక్తి తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోవడం జరిగింది. పోలీ సులుసంఘటనస్థలాన్ని చేరుకొని ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు..

## తాటి కల్లుతో క్యాన్సర్‌కు చెక్కు పెట్టొచంటున్నా నిపుణులు

- గీత కార్మికులను ఆదుకోవాలి: యరసంగి ప్రవీణ్ గౌడ్



**బయ్యారం, ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** తాటి కల్లు ,ఈత కల్లు తాగడం ద్వారా ఆరోగ్యానికి మేలు జరుగుతుందని గీత కార్మికులతో పాటు రైతులు, కల్లు ప్రియులు అంటున్నారు. నాణ్యమైన కల్లును అందిస్తున్నామని గీత కార్మికుడు ప్రవీణ్ గౌడ్ అన్నారు.చాలా వరకు తాటి,ఈత కల్లు తాగడం ద్వారా ఆరోగ్యానికి మేలు జరుగుతుందని శాస్త్రజ్ఞులు కూడా వెల్లడించారని ఈ కల్లు కాకుండా వైన్ షాపులో దొరికే మందును సేవించడం ద్వారా అనేక రకాల రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. అదే చెట్టు ద్వారా ప్రకృతి ప్రసాదించే కల్లు తాగడం ద్వారా ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యానికి ఎంతో దోహద పడుతుందంటున్నారు.ఈ సందర్భంగా ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివి కూడా ఉద్యోగ అవకాశాలు రాక కుల వృత్తినే నమ్ముకున్న కానీ,ఈ వృత్తి అనునిత్యం కత్తి మీద సమేనని ప్రాణాల అరిచేతిలో పెట్టుకుని కల్లును చెట్టు నుంచి తీసేందుకు కష్ట పడుతున్నామన్నారు. ఎంతో మందికి తాటి కల్లు అంటే ప్రాణమని గ్రామీణ ప్రాంతాల్లోనే నాణ్యమైన తాటికల్లు అధికంగా దొరుకుతుందని నగరాలలో కల్లు దొరకడం చాలా కష్టం కాబట్టి తాటి కల్లు కావాలనుకునే నగర వాసులు చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లి మరి తాగి వస్తారన్నారు. తాటికల్లు ఆరోగ్యానికి మంచిదని ఏ దావత్ లోనైనా నాటి నుండి నేటి వరకు తాటికల్లు తాగడం ఆనవాయితీగా మారిందన్నారు. తాటి కల్లును ఔషధంగా తీసుకునే వారి సంఖ్య రోజురోజుకి పెరుగుతుందన్నారు.దీన్ని హెల్త్ టానిక్ గా చెప్పుకుంటారని,ఎన్నో పరిశోధనలు కూడా తాటికల్లు ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెప్పయని, సెలవు దినాల్లో పట్టణాల నుండి ఫోన్ చేసి మరి ముందుగానే బుక్ చేసుకొని ఎంతో మంది ఉన్నత స్థాయి వాళ్ళు కూడా వచ్చి కల్లు తాగి సరదాగా కాసేపు గ్రామాలలో గడిపి పోతారని వారు గౌడన్నలతో కలిసి ఎన్నో కబుర్లు చెపుతారన్నారు. నిరా కు ఎక్కువ ప్రాధాన్యత నిస్తారని కల్లు ప్రియులు పొద్దటి కల్లు ఎక్కువగా ఇష్టపడుతుంటారని, ఈ కల్లు అనేది నవంబర్ డిసెంబర్ నెలలో ప్రారంభమై మే, జూన్ నెలాకారువరకు పారుతుందన్నారు.ఈ కల్లు చిన్న పెద్ద అనే తేడా లేకుండా తాగుపిస్తే ఆరోగ్యం బాగుంటుందని పెద్దలు బావించేవారన్నారు. ప్రభుత్వం కూడా గీత కార్మికులను ఆదుకోని అండగా ఉండాలని,కల్లుగీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని బెల్ట్ షాపులని తగ్గిస్తే వారికి గిరాకి పెరుగుతుందని కల్తీ మద్యం ద్వారా ఎంతో మంది ప్రజలు చనిపోతున్నారని తాటి కల్లు వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని గౌడ్ లు అంటున్నారు.ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరించి గౌడ వృత్తిని కాపాడాలని వారు కోరుకుంటున్నారు.

## మహబూబాబాద్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ జట్టు ఎంపిక



**బయ్యారం, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బయ్యారం మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో గత ఐదు రోజులుగా సబ్ జూనియర్ బాలుర కబడ్డీ కోచింగ్ క్యాంపు నిర్వహించి 12 మంది జిల్లా జట్టును బుధవారం ఎంపిక చేశారు. ఈ ముగింపు సమావేశానికి మహబూబాబాద్ జిల్లా కమిటీ అసోసియేషన్ అధ్యక్షులు మద్ది వెంకటరెడ్డి, కోశాధికారి ఈసం స్వామి, అసోసియేషన్ జాయింట్ సెక్రటరీలు బానోత్ చాంప్ల నాయక్, రసమల్ల అనిల్ యాదవ్ బయ్యారం మండలం కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు వీరబోయిన సంపత్ యాదవ్, మహబూబాబాద్ జిల్లా కమిటీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఇస్లావత్ లచ్చరామయ్య, ఉపాధ్యక్షులు గంధసిరి శ్రీనివాస్, బయ్యారం సీనియర్ క్రీడాకారులు నవీన్, విష్ణు,సూరి, రఘు, తదితరులు పాల్గొన్నారు. ఇక్కడ శిక్షణ పొందినటువంటి జిల్లా జట్టు వికారాబాద్ జిల్లాలో ఈ నెల 20,21 22,23 తేదీలలో జరిగే తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటారని తెలిపారు.

## పటాన్‌చెరులో ఘనంగా శివాజీ జయంతి ర్యాలీ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** శివాజీ యువసేన మరియు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలో శివాజీ జయంతి ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు వేలాది మంది యువకులు హాజరై, దేశభక్తిని ప్రదర్శించారు.ర్యాలీ పాండవ్యాల తాళం, సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి నినాదాలు మధ్య ఎంతో వైభవంగా ప్రారంభమైంది. ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క సాహస, ధైర్యం, ధర్మ నిబద్ధత యువతకు స్ఫూర్తిగా నిలిచేలా వేడుకలు సాగాయి.ఈ కార్యక్రమానికి వివిధ సామాజిక, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు హాజరై, శివాజీ జీవిత గాధను వివరించారు. యువత శివాజీ మహారాజ్ సిద్ధాంతాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. కేసరియా జెండాలు పట్టుకుని, శివాజీ నినాదాలతో యువకులు పట్టణ వీధులను కాంతిమంతం చేశారు.స్థానిక ప్రముఖులు, సంఘ నాయకులు శివాజీ మహారాజ్ సేవలు, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి విలువలు గురించి ప్రసంగించారు. ఈ వేడుకల్లో క్రమశిక్షణ, ఐక్యత, శాంతి వాతావరణాన్ని కొనసాగించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయబడ్డాయి.కార్యక్రమం ముగింపు సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి నివాళులర్పించి, ఆయన సిద్ధాంతాలను పాటించేలా ప్రతిజ్ఞ చేశారు. నిర్వాహకులు ఈ విజయవంతమైన కార్యక్రమానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తమ్ముడు గూడెం మధుసూదన్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు మాదిరి పృథ్వీరాజ్ సంఘము నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "నేర రహిత సమాజమే మన అంతిమ ధ్యేయం"

- విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి
- ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి: ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్




**మహబూబాబాద్ క్రైమ్, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులతో టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారీగా నేర నియంత్రణ, కేసుల విచారణ తీరు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో వారికి ఎదురవుతున్న సమస్యలను కూలంకషంగా తెలుసుకుని వాటి పరిష్కారాలు,సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిఎస్పీలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు.రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేర పరిశోధనలో, సాంకేతిక ఆధారాలను మరియు సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రజలతో మమేకమై పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల గురించి అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్టపరిధిలోనే పని చేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షా రేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు.మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. గంజాయి సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించారు.

# విశ్రాంతి ఉద్యోగుల కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కై ప్రచారము నిర్వహించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ. రాబోతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో విద్య వేత్త నరేందర్ రెడ్డి గారికి అవకాశం కల్పించాలి. దశబ్ద కాలాల నుండి మనందరం ఈ జగిత్యాల వాసులం అందరం కలిసి ఉన్న వారిమి. నా ప్రజా జీవితం నాలుగు దశాబ్దాలు గడుస్తుంది ఆనాటి నుండి ఈనాటి వరకు మన అందరం కూడా వివిధ దశలలో కలిసి పనిచేశాం. గత శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా మీరందరూ కూడా నాకు అండగా నిలిచి ఒక ఆత్మస్థైర్యాన్ని నింపి మా ప్రాంత వాస్తవుడు మా సమస్యలు తెలిసినవాడు మా విశ్రాంతి ఉద్యోగస్తుల సమస్యల గురించి స్పందించగలిగే అనుభవం ఉన్నటువంటి వారు అని నాకు అవకాశం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలిచినప్పటికీ ఆనాటి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక రాజకీయాలకు అతీతంగా కొనసాగింది మొదటి కౌంటింగ్ లోనే గెలుపొందా. రాజకీయంగా అందరం కూడా ఎప్పుడు ఆశించిన ఫలితం పొందడం కానీ ప్రజా జీవితంలో నేను ఏ హోదాలో ఉన్న ప్రజా సేవకు ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడే విధంగా బాధ్యతగా నా కర్తవ్యం నిర్వహించాను. నా ఆరు సంవత్సరాల ఎమ్మెల్సీ పదవీకాలంలో శాసనమండలిలో ప్రతి సమస్యపై ప్రసంగించాను. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేశాను. ఆ స్థానాన్ని భర్తీ చేసే అభ్యర్థి విద్య వేత్త నరేందర్ రెడ్డి అయితేనే న్యాయం జరుగుతుంది. విద్యావేత్త ఉద్యోగ నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ అబ్యర్థి నరేందర్ రెడ్డి. ఆనాడు విద్య కోసం గుంటూరు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి టిఆర్ఎస్ కార్యనిర్వాహన అధ్యక్షుడు కేటీఆర్ సైతం గుంటూరులో విద్యను అభ్యసించారు. తదుపరి తెలంగాణ ప్రాంతంలో ప్రైవేట్ సెక్టార్ కళాశాలలో అత్యధిక ఫీజులతో ఉండడం ఆనాడు కుటుంబాలకు ఆల్ ఫోర్స్ కళాశాల నిర్వహించి మంచి విద్యను మధ్యతరగతి కుటుంబాలకు అందించిన వ్యక్తి నరేందర్ రెడ్డి అది మనందరికీ తెలిసిన





విషయం. ఏ రాజకీయ పార్టీలను అభ్యర్థుల గురించి నేను మాట్లాడ దలుచోకోలేదు మనకు ఏ అభ్యర్థి పనిచేస్తారో ఆలోచన చేయండి విద్యావేత్త అయిన నరేందర్ రెడ్డి సమర్ధవంతుడు. విశ్రాంతి ఉద్యోగస్తుల సమస్యలపై తాను రాబోయే శాసనమండలి సమావేశాలు మరోసారి చర్చిస్తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నా బాధ్యతగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. %ూ ా ూ% మరియు సర్వీస్ నిబంధనలు %ూ = జ% ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి 2023 రావలిసిన %ూ = జ% ఇంకా రాలేదు అని తెలిపారు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం (1 )ఒక %ూ = జ% ఇవ్వడం జరిగింది మిగిలిన %ూ = జ% ఇవ్వడం ప్రభుత్వం బాధ్యత. %ూ = జ% కి సంబంధించిన అంశం తాను తప్పకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను పి ఆర్ సి ప్రకటింప చేయబడే విదంగా తాను శాసన మండలిలో మాట్లాడుతాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను అన్నారు. పిఆర్ సి తో పాటు డి ఎ గాని ఈ హెచ్ ఎస్ ఎంప్లాయిమెంట్ హెల్త్ స్కీం క్యాష్ లెస్ ప్రభుత్వం రాజ్యాంగపరంగా కల్పించిన హక్కు విద్య వైద్యం అన్నారు. నిరుపేద వర్గాల వారందరికీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ లో 10 లక్షల వరకు వైద్యం అందిస్తుంది. ఉద్యోగస్తులకు ఉపాధ్యాయులకు కూడా వైద్య సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది మీపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా వైద్య సదుపాయం కల్పించి బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది ఈ బాధ్యత నేను తీసుకుంటానన్నారు. నాకున్న ఈ కొద్ది సమయంలో ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు విశ్రాంతి ఉద్యోగస్తులకు అందరికీ సంబంధించి ఏ విధంగానైతే రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించడం జరుగుతుందో ఉద్యోగులకు ఉపాధ్యాయులకు విశ్రాంతి ఉద్యోగస్తులకు 10 లక్షల రూపాయల వరకు క్యాష్ లెస్ వైద్య సదుపాయం అమలు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను అది నా బాధ్యత అన్నారు. గత ప్రభుత్వం 317 జీవో 4 జోన్లుగా విభజించడంతో ఉద్యోగస్తులు ఆత్మహత్య చేసుకున్నారు. మన ప్రాంతంలో భీంగల్ గ్రామ ఉపాధ్యాయురాలు గాంధారి గ్రామానికి బదిలీ చేయడంతో ఉద్యోగ ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడింది. నూతన ప్రభుత్వం 317 అంశాన్ని పరిష్కారానికి కమిటీ వేసింది. ఉమ్మడి పది జిల్లాల వారిగా జోన్లు ఏర్పాటుకు ఆలోచన జరిపింది. సంవత్సర కాలం గడుస్తున్న 317 జీవో పరిష్కారం కాలేని విషయం వాస్తవం ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను అని అన్నారు. గత ప్రభుత్వంలో టెట్ పరీక్ష నిర్వహించలేక పోయింది ఈ అంశంపై నేను అప్పుడు అసెంబ్లీలో ప్రశ్నిస్తే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కి టెట్ అంటే కూడా ఏంటో తెలియక జీవన్ రెడ్డి ఏదో అంటున్నారు ఆ టెట్ అంటే ఏంటో చూడండి అని సంబంధిత మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి తెలపడం జరిగిందన్నారు. కానీ నూతన ప్రభుత్వం టెట్ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. నేను ఏ హోదాలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తన చివరి క్షణం వరకు ప్రజా సేవలో ఉంటా తనకు ఉన్న అనుభవం ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పడతానన్నారు.

# హలీం స్టాల్స్ ఏర్పాటుకు అనుమతి ఇప్పించండి

### - ఎంఐఎం జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 19(పిసి డబ్ల్యూ న్యూస్):** నగరంలోని ముకరంపుర గ్రాండ్ హెరీటల్ ఎదురుగా ఉన్న మల్టీపర్పస్ పార్క్ ఆవరణలో.. పలు ప్రాంతాల్లో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని హలీం స్టాల్స్ ఏర్పాటు కోసం వ్యాపారుల సౌకర్యార్థం అనుమతి ఇప్పించాలని ఎంఐఎం జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, జిల్లా మంత్రి, పొన్నం ప్రభాకర్ కు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు, జిల్లా కలెక్టర్, సిపిలకు ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు. వ్యాపారులు ట్రాఫిక్కు అంతరాయం లేకుండా జాగ్రత్తలు పాటిస్తూ హలీం స్టాళ్లను ఏర్పాటు చేసుకోని, అధికారులకు సహకరిస్తారని, ప్రభుత్వ సూచనలను, ట్రాఫిక్ నియమాలను పాటిస్తారని పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా రాత్రి వేళల్లో టీ స్టాళ్లకు, హొటళ్లకు, ఐస్ క్రీమ్ పార్లర్లకు, కిరాణం షాపులకు, మిల్క్ హౌస్ లు తెరిచి ఉండేటట్లు అధికారులు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపుకు బీజేపీ ప్రచారం



**జగిత్యాల,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం నాయకురాలు భోగ శ్రావణి, బీజేపీ మండల అధ్యక్షుడు భాయ్ లింగారెడ్డి. ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో మండల అధ్యక్షులు బాయి లింగ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్ గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి అని కోరడం జరిగింది. మరియు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపియగలరని కోరారు. ఈ గెలుపు తో రానున్న స్థానిక సంస్థలలో బీజేపీ పార్టీ విజయం కాయమని నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ నాయకత్వం లో అన్ని స్థానలను బీజేపీ కైవసం చేసుకుంటుంది అన్నారు,ఇట్టి కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం నాయకురాలు భోగ శ్రావణి, మండల నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాలొగొన్నారు,

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా ధర్మ పరిరక్షకుడు చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**జగిత్యాల,ఫిబ్రవరి 19 ( పిసిడబ్ల్యూ న్యూస్ ):** విదేశీయ, విదర్మీయ పాలనను అంతమొందించి సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసం జీవితాంతం పోరాటం చేసిన యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్ అన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు శివాజీ జయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీ కోదండ రామాలయంలో ధర్మ ధ్వజానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని గీత విద్యాలయం వద్దకు చేరుకొని ధర్మ ధ్వజాన్ని ఆవిష్కరించి, శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలతో నివాళులర్పించారు. ఈసందర్భంగా చిట్ల గంగాధర్ మాట్లాడుతూ అత్యంత శక్తివంతమైన మొగల్ సామ్రాజ్యాన్ని, ఆదిల్ షాహి, రాజ్యాన్ని ఎదిరించి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన వీర యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. అతి సామాన్య కుటుంబంలో జన్మించిన శివాజీ తోటి గిరిజనులైన మావళీలలో దేశభక్తిని, స్వరాజ్య భావనను నింపి ప్రపంచంలోనే అతి శక్తివంతమైన సైన్యంగా తీర్చిదిద్దిన వ్యక్తి శివాజీ అన్నారు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం, పరిపాలన దక్షత, యుద్ధ నైపుణ్యం వంటి గుణాలలో శివాజీకి సాటి ఎవరూ లేరని అన్నారు. శివాజీ స్ఫూర్తిని చాటి చెప్పడం కోసం ప్రతి సంవత్సరం శివాజీ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుక



**మల్లంపల్లి మండల ప్రతినిధి ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** మల్లంపల్లి మండల కేంద్రంలో హిందూ ధర్మ రక్షకుల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ల్యాద శ్యామ్ రా వు హుస్సేన్ పల్లి గోపి షాపూర్ మహేందర్ షాపుర్ కమలాకర్ ఇటీకాల కర్ణాకర్ ల్యాద లక్ష్మణ్ అంబరకొండ లింగరావు తిప్పరపు సురేష్ కూడ్తాల రాజేందర్ వనమా శ్రీనివాస్ పొనుగోంటి రవి కత్తి హరీష్ గౌడ్ దాసరి వెంకటేష్ యాదవ్ గొట్టిముక్కుల నరేష్ బైకని మహేందర్ యాదవ్ కొండా యుగే%శీ%ధర్ కందునూరి సాయి పటేల్ తోగారు శివపటేల్ గొట్టిముక్కల రాకేష్ శర్మ హిందూవులు తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల అదుపులో పలువురు గంజాయి విక్రేతలు విక్రయించిన వినియోగించిన చట్టప్రకారం కఠిన చర్యలు డి ఎస్పీ రఘు చందర్

**జగిత్యాల,ఫిబ్రవరి 19 ( పిసిడబ్ల్యూ న్యూస్ ):** గంజాయి అమ్ముతున్నారన్న పక్కా సమాచారంతో ఐదుగురు గంజాయి విక్రేతలను అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. బుధవారం సాయంత్రం రూరల్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించి నిందితులను మీడియా ముందు హాజరు పరిచారు. జగిత్యాల రూరల్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు డీఎస్పీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని కండ్లపల్లి శివారులో గంజాయి కలిగి ఉన్న 1 మానుక కులదీప్ 21 (జగిత్యాల గాంధీ నగర్) 2 బొక్కనపల్లి పవన్ కుమార్ 20 జగిత్యాల రూరల్ మండలం (గుట్రాజుపల్లి) 3 మగ్గిడి రాకేష్ 21 జగిత్యాల టౌన్ కు చెందిన వీరిని పట్టుకొని వారి వద్ద నుండి 130 గ్రాముల నిషేధిత గంజాయి మూడు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ రఘు చందర్ తెలిపారు. అదే విధంగా బుధవారం మధ్యాహ్నం రఘురాముల కోట శివారులో గంజాయి కలిగి ఉన్న జగిత్యాలకు చెందిన కోరేపు సాయి 22 ,జగిత్యాల మార్కండేయ నగర్ కు చెందిన ఆనుమల్ల లోకేష్ కుమార్ 25 లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విక్రేతలు ఉట్నూర్ లోని ఒక వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుక్కొని వారి జల్సాల డబ్బుల కోసం ఇక్కడ యువకులకు అమ్ముతున్నారని సమాచారం మేరకు వారి వద్ద నుండి 1211 గ్రాముల నిషేధిత గంజాయి రెండు మొబైల్ ఫోన్ లు స్వాధీన పరుచుకున్నారన్నారు. సమాచారం తెలిసినవారు పోలీసులకు తెలపాలన్నారు. నిషేధిత గంజాయిని విక్రయించిన, వినియోగించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి నిందితులను పట్టుకున్న జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి ,రూరల్ ఎస్సై ఎన్. సధాకర్ కానిస్టేబుల్ ఎం. శ్రీనివాస్, ఉమర్, మోహన్, శ్రీనివాస్ లను డీఎస్పీ రఘు చందర్ అభినందించారు.




# ముతురాలి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం

### - యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దానసరి సూర్య

**ములుగు జిల్లా ఫిబ్రవరి 19 (పిసి డబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని చల్వాయి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన బందెల అరుణ కుటుంబానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దానసరి సూర్య 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు బందెల అరుణ కుటుంబ ఆర్థిక సమస్యలను యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ దానసరి సూర్యాకు వివరించడం జరిగింది వెంటనే సూర్య 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించమని పంపించారు ఇలాగే ఊరిలో ఎలాంటి అవసరం ఉన్న నన్ను సంప్రదించగలరని సూర్య హామీ ఇవ్వడం జరిగింది ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు తల్లిని మించిన తనయుడు మంచి మనసున్న మారాజు సూర్య అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు



# ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరుగుతాయనే నమ్మకం లేదు...

### - ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్

**కరీంనగర్,ఫిబ్రవరి19(పీసీడబ్ల్యూ న్యూస్):** అధికార పార్టీ కాంగ్రెస్ యదేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘిస్తుంది.ఫామ్ 4 లో పొందుపరిచిన విధంగా కాకుండా బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లు మార్చి సీరియల్ నెంబర్ ను తారుమారు చేశారు.ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి పోటీ చేస్తున్న తనకు సీరియల్ నెంబర్ 11 కెటాయించారు.ఎలక్షన్ కమిషన్ వెబ్ సైట్ లో అభ్యర్థుల డాటాకు ప్రైవసీ లేదు.వ్యక్తిగత వివరాలు వెబ్ సైట్ లో బహిర్గతం కావడం సైబర్ క్రైమ్ కిందకు వస్తుంది.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలి.... రాష్ట్ర ఎన్నికల అధికారులను వెంటనే మార్చాలి... కేంద్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం - సర్దార్ రవీందర్ సింగ్ పేర్కొన్నారు.



